



జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ఆర్థికశాఖమంత్రి యనమల రామకృష్ణుడు, ఉపసభాపతి బుద్ధప్రసాద్, మంత్రి కొల్లు, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి

ఈనాడు
కృష్ణా
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు

సమతుల అభివృద్ధే ప్రభుత్వ ఆకాంక్ష

స్వాతంత్ర్య దిన సందేశంలో మంత్రి యనమల

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అసమానతలకు తావులేని సమ సమాజ స్థాపన ద్వారా స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి చేరువ చేయాలన్నదే ప్రభుత్వ అభిమతమని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకలకు హాజరైన ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగనిరతితో దాస్య శృంఖలాలను తెంచుకుని 71వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో వారి త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరముందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయులందరికి నివాళులర్పించారు. రాష్ట్రానికి చెందిన పలువురు సమరయోధులను పేరుపేరునా గుర్తు చేస్తూ వారి దేశభక్తి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. తీవ్ర ఆర్థికలోటుతో ఏర్పడిన రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాలు సమతుల అభివృద్ధి సాధించేలా తీసుకుంటున్న చర్యలను వివరించారు. రూ.1.50 లక్షల కోట్ల బడ్జెట్‌లో దాదాపు 65 వేల కోట్లు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రూ.24 వేల లోటు బడ్జెట్‌తో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి (మిగతా 2వ పేజీలో)



బల్లిపర్రు గురుకుల పాఠశాల బాలికల నృత్యం

చౌకగా.. నాణ్యంగా..

- జిల్లాకు 52,986 ఇళ్లు మంజూరు
- రూ.3లక్షల రాయితీ
- మూడు కేటగిరీలలో నిర్మాణం
- భూ సేకరణ పూర్తి



ఈనాడు, అమరావతి

పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదలకు నివాసగృహాల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. విజయవాడతో సహా కృష్ణా జిల్లాలోని 8 పురపాలక సంఘాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి అత్యధిక నివాస గృహాలు నిర్మాణం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఈగృహాలను నిర్మాణం చేయనున్నారు. రానున్న ఆర్థిక సంవత్సరానికి పక్కా గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో స్థలాలను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని పురపాలక సంఘాల్లో స్థలాల ఎంపిక పూర్తయింది. నిరుపేదల కోసం మూడు రకాలుగా గృహాలను నిర్మాణం చేయనున్నారు. జీప్లస్3 తరహాలో బహుళ అంతస్తుల భవనాలను రూపొందిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఈఏడాది అత్యధికంగా రాష్ట్రానికి 2.25 లక్షల గృహాలను మంజూరు చేయగా (మిగతా 2వ పేజీలో)



నెమలి ఆలయంలో పవిత్రాలతో అలంకరించిన వేణుగోపాలస్వామి మూలవిరాట్

ముకుందా.. మురారి

వైభవంగా నెమలి వేణుగోపాలుడి కృష్ణాష్టమి వేడుకలు

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తుల గోవింద నామస్మరణతో నెమలి ఆలయం మార్మోగింది. తమ ఇలవేల్పు శ్రీకృష్ణ పరమాత్మను ఆయన జన్మదినాన దర్శించుకుని తరించేందుకు తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు మూడో రోజైన మంగళవారం శాస్త్రోక్తంగా సాగాయి. వేడుకలను పురస్కరించుకుని వేణుగోపాలస్వామికి ప్రధానార్చకులు టి.గోపాలాచార్యులు ఆధ్వర్యంలోని రుత్విక బృందం ఉదయం 4.30 గంటలకు సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చనలు ఆరాధన, 5గంటలకు అష్టకలశ స్నపన, పవిత్రాలతో అలంకరణ, బాలభోగ నివేదన పూర్తిచేసి (మిగతా 2వ పేజీలో)

చౌకగా.. నాణ్యంగా..

(మొదటిపేజీ తరువాయి)

కృష్ణా జిల్లాకు 52,986 గృహాలను కేటాయించారు. గుంటూరు జిల్లాకు 32,577 గృహాలను మంజూరు చేశారు. రాజధాని ప్రాంత జిల్లాలకే కేటాయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈఏడాది మార్చినాటికి 52,986 పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా విజయవాడ నగరపాలక సంస్థలో నిరుపేదలకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పట్టణ ప్రాంత గృహనిర్మాణాన్ని ఏపీ టిట్‌కో (టౌన్‌సిప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) పర్యవేక్షించనుంది.

1.66లక్షల గృహాల నిర్మాణం..!

రానున్న అయిదేళ్లలో అంటే 2020-21 నాటికి జిల్లాలోని పట్టణాల్లో 1,66.777 గృహాలను నిర్మాణం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద వీటిని నిర్మాణం చేసి అందించనున్నారు. దీనికి సంబంధించిన ప్రణాళికలను టిట్‌కో రూపొందించింది. దీనికిగాను విజయవాడ నగరపాలక సంస్థతో పాటు జగ్గయ్యపేట, నందిగామ, నూజివీడు, తిరువూరు, పెడన, వుయ్యూరు, మచిలీపట్నం, గుడివాడ పురపాలక సంఘాలను ఎంపిక చేశారు. ఈప్రాంతంలో సర్వే ప్రకారం నివాసాలు లేని నిరుపేదలు, మధ్యతరగతి వారు మొత్తం 2.02లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఇప్పటి వరకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 72,138 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2017-18 సంవత్సరంలో అత్యధికంగా 52వేల గృహాలను నిర్మాణం చేసేందుకు నిర్ణయించారు.

పట్టణ గృహనిర్మాణ పథకం కింద మొత్తం మూడురకాలుగా విభజించారు. మురికివాడల ప్రాంతాల్లో నివాసం ఉండే వారికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వనున్నారు. బలహీన వర్గాలకు క్రెడిట్ లింకేజి కింద నిర్మాణం చేసేవాటిని క్లాస్(సీఎల్ఏఎస్ఎస్)గా, పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్మించే గృహాలు (ఏహెచ్‌పీ)గానూ, అబ్దిదారులకు సబ్సిడీ అందించి వ్యక్తిగతంగా నిర్మాణం చేసే గృహాలు (బీఎల్‌సీ)గా విభజించారు.

ఈ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం రూ.1.50లక్షలు రాయితీ అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అంతే మొత్తం సబ్సిడీ ఇవ్వనుంది. ఒక్క యూనిట్‌కు రూ.3లక్షల చొప్పున సబ్సిడీ ఇస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆయా కాలనీల్లో మౌలిక వసతులు మురుగునీటి వ్యవస్థ, మంచినీటి సరఫరా ఇంటర్నల్ రహదారులు, ఇతర వసతులుతో పాటు పీహెచ్‌సీలు, పాఠశాలలు ఏర్పాటు చేయనుంది.

ఈ పక్కా గృహాలను నాణ్యతతో అన్ని మౌలిక వసతులతో నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రైవేటు డెవలపర్లు ఎలా నిర్మాణం చేస్తారో అలాగే కాలనీలు ఉండాలనే ఆలోచనతో ఉంది.

2017-18కి మంజూరైన గృహాలు!

ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం 52,986 గృహాలను నిర్మాణం చేయనున్నారు. ఒక నగరపాలక సంస్థతో పాటు 8 పురపాలక సంఘాల్లో ఈ గృహాలను నిర్మాణం చేస్తారు. ఇప్పటికే స్థల సేకరణ పూర్తయింది.

నగరం	ఏహెచ్‌పీ	బీఎల్‌సీ	మొత్తం గృహాలు	అవసరమైన భూమి	సేకరించిన భూమి (ఎకరాల్లో)
విజయవాడ	28,152	–	28,152	221.06	190
జగ్గయ్యపేట	1504	1905	3409	14.06	14.06
నందిగామ	2496	–	2496	26.80	26.08
నూజివీడు	3070		3070	24.00	24.00
తిరువూరు	2500		2500	27.51	27.51
ఉయ్యూరు	3744		3744	29.21	29.21
గుడివాడ	2100	1115	3215	77.46	77.46
మచిలీపట్నం	6400	–	6400	51.32	51.32
పెడన	---	--	–	6.06	–
	49966	3020	52,986	497.68	460.56

మొత్తం 1,20,950 గృహాలకు గాను రూ.8022 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరుకు సంబంధించిన 37 యూఎల్‌బీ యూనిట్లు ఉన్నాయి. వాటిని ఈ వ్యయంతోనే నిర్మాణం చేయనున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద అర్బన్ పథకం కింద నిర్మాణం చేయనున్నారు. జీప్లస్3 తరహాలో ఉంటాయి. గతంలో రాజీవ్‌గృహకల్ప, జఎన్‌ఎన్‌యూఆర్‌ఎం నిధులతో నివాసాలు నిర్మాణం చేశారు.

మొదటి దశలో గుడివాడ పురపాలక సంఘం పరిధిలో 3312 గృహాలను నిర్మాణం చేయాలని నిర్ణయించారు. దీనికి మూడురకాల డిజైన్లు ఖరారు చేశారు. టైపు1లో 300 చదరపు అడుగుల విస్తీర్ణం (సూపర్ బిల్డప్ ఏరియా), టైప్2లో 365 చదరపు అడుగుల విస్తీర్ణం, టైపు3లో 430 చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటుంది.

ఈభవనాలను జీప్లస్3 తరహాలో నిర్మాణం చేస్తారు. షియర్‌వాల్ టెక్నాలజీని వినియోగిస్తారు. 15 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది.

వర్టిఫైడ్ ఫ్లోరింగ్, సిరామిక్ టైల్స్ స్నానపు గదులు, వంటగదికి సిరామిక్ ఫ్లోరింగ్ ఉంటుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సబ్సిడీ మినహా మిగిలిన సొమ్ము బ్యాంకుల నుంచి రుణాన్ని అందిస్తారు.

వీటి అంచనా వ్యయం రూ.5.72లక్షలు, 6.74 లక్షలు, రూ.7.71లక్షలుగా నిర్ణయించారు. లబ్ధిదారుని వాటాగా మొదటి రకానికి రూ.5వేలు, రెండో రకానికి రూ.50వేలు, మూడో రకానికి రూ.లక్ష నిర్ణయించారు.

లబ్ధిదారులను కేటగిరి వారీగా ఎంపిక చేస్తారు. అనంతరం లబ్ధిదారుని వాటా చెల్లించాల్సి ఉంటుంది. నిర్మాణ ప్రాంతాల్లో నేలస్వభావాలను పరీక్షించి భూమిని స్వాధీనం చేసుకుంటారు. అనంతరం నిర్మాణాలను ప్రారంభిస్తారు. పెడన పట్టణానికి 768 ఏహెచ్‌పీ గృహాలను, 853 బీఎల్‌సీ గృహాలను ప్రతిపాదించగా మంజూరు కాలేదు. వచ్చే ఏడాదికి కేటాయించారు.

గృహనిర్మాణానికి ప్రాధాన్యం!

పట్టణ ప్రాంతాల్లో అందరికీ గృహాలు కింద అయిదేళ్ల కార్యచరణ ప్రణాళిక రూపొందించాం. దీనికి టిట్‌కోకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి యూనిట్‌కు రూ. 3లక్షల సబ్సిడీ అందిస్తున్నాం. ప్రైవేటు భవనాలకు దీటుగా నిర్మాణం చేయనున్నారు. త్వలో పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం అత్యధికంగా కృష్ణా జిల్లాకు మంజూరు చేయడం విశేషం. 52,986 గృహాలను ఈఏడాది నిర్మాణం చేస్తాం. **– బి.లక్ష్మీకాంతం, కలెక్టర్**



రుణయాగం నిర్వహిస్తున్న అర్చకులు

ముకుందా.. మురారి

(మొదటిపేజీ తరువాయి) స్వామివారి మూలవిరాట్‌ను భక్తులకు దర్శనం కల్పించింది. యాగశాలలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి 1008 తులసీ దళాలతో సహస్ర నామపూజ, 108 తామర పుష్పాలతో అష్టోత్తర శతనామపూజ, ద్వాదశాక్షరి మహాయజ్ఞం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్దఎత్తున అన్నదానం చేశారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన పులిహోర, తలిహోర, మిలిహోర, దద్దోజనం, చక్రపొంగలి, క్షీరాన్నం, శనగలు, వడపప్పు, కాయపిండి (9 రకాల ప్రసాదాలు), పానకం నివేదన చేసి భక్తులకు పంచారు. గోశాలలో గోమాతలకు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వడ్లమూడి రాజశేఖర్, ఈవో వై.శివరామయ్య భక్తులకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామివారికి నివేదించిన 9 రకాల ప్రసాదాల పంపిణీని రాజశేఖర్ ప్రాంభించారు. ఖమ్మం జడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత స్వామివారిని దర్శించుకున్నారు. భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భజన, భక్తి గీతాలు అలరించాయి. తెలంగాణ నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులు పాలపొంగళ్లతో మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి 7గంటలకు ఆలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు.

సమతుల అభివృద్ధే ప్రభుత్వ ఆకాంక్ష

(మొదటిపేజీ తరువాయి)

నదుల అనుసంధానం ద్వారా గత సంవత్సరం పంటలను కాపాడుకోగలిగామన్నారు. ప్రస్తుతం 49 టీఎంసీల గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాలోని 10 లక్షల ఎకారాలకు పైగా సాగునీరు అందించామనీ, వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన కృష్ణాలో తలసరి ఆదాయం బాగానే ఉన్నా ఆర్థిక అంతరాలు తొలగించే దిశగా కృషిచేయాల్సి ఉందని తెలిపారు. సేవా, పారిశ్రామిక రంగాల పరంగా కాస్త వెనుకబాటులో ఉండటాన్ని ప్రస్తావిస్తూ వృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాల్సి ఉందన్నారు. బ్రిటీష్ కాలంలో మచిలీపట్నం పోర్టు ఔన్యత్యాన్ని చెబుతూ ప్రభుత్వం పోర్టు, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు పట్ల దృష్టి సారించాల్సి వచ్చిన ప్రాధాన్యతను వివరించారు. జిల్లానే కాకుండా రాష్ట్ర ప్రయోజనాలు ముడి పడి ఉన్న పోర్టు విషయంలో కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. రాజధాని అమరావతికి దగ్గరగా ఉండే పోర్టుకు ప్రపంచ వాప్త గుర్తింపు లభిస్తుందన్నారు. భూ సమీకరణ విషయంలో రైతులు భయపడాల్సిన అవసరం లేదని వారికి ఇబ్బంది లేకుండా అవసరమైన భూమిని మాత్రమే సమీకరిస్తారని చెప్పారు. జిల్లాకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని తన సందేశం ద్వారా వివరించారు. మీసేవ కేంద్రాల్లో కాలపరిమితి దాటిన 43 వేల దరఖాస్తులను పరిష్కరించడం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఈ-క్రాప్ బుకింగ్, మీకోసం అర్జీల పరిష్కారం వంటి అంశాల్లో జిల్లా రాష్ట్రంలో అగ్ర స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుత సంవత్సరం నిరుపేదలైన 50 వేల మందికి ఇళ్ల స్థలాల పంపిణీ, డిసెంబరు నాటికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు పక్కాభవనాల ఏర్పాటు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. నూరు శాతం గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం ద్వారా జిల్లాను పొగరహిత జిల్లాగా ప్రకటించుకున్నామని, త్వరలో బహిరంగ మలవిసర్జన రహిత, పౌష్టికాహార లోపరహిత, రక్తహీనత రహిత జిల్లాగా రూపుదిద్దుకోనుందన్నారు. ఆయా సంక్షేమ శాఖల పరంగా అమలు చేస్తున్న కార్యక్రమాలు, వ్యవసాయ, వైద్య, విద్య, ఉపాధి, గృహ నిర్మాణ, తదితర రంగాల్లో సాధించిన ప్రగతిని తెలియచేశారు. జిల్లాలోని 970 గ్రామ పంచాయతీలను డిజిటల్ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తూర్పు డెల్టా ఆధునికీకరణ పనులు 76 శాతం మేర పూర్తయ్యాయని, గత ఆర్థిక సంవత్సరంలో నీరు-చెట్టు పథకం ద్వారా రూ.228 కోట్ల వ్యయంతో 5వేల పనులు పూర్తి చేయడమే కాకుండా ప్రస్తుతం రూ.113 కోట్ల అంచనాలతో 1,400 పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా 2.8 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిచేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా వీరపనేనిగూడెం, మల్లవల్లి ప్రాంతాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాల పరంగా విజయవాడ-మచిలీపట్నం ఎన్‌హెచ్ 65 రహదారి నాలుగు లేన్లగా విస్తరణ, విజయవాడలో ఆరులేన్ల ఫ్లైఓవర్ నిర్మాణం, గన్నవరం విమానాశ్రాయ అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి వంటి పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడంతో పాటు రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరమైర అసమానతలను తొలగించుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకారం అందించడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో విశేష కృషి చేసిన అధికారులు, ఇతర సిబ్బందికి మంత్రి యనమలతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, జడ్పీ ఛైర్ పర్సన్ గద్దె అనూరాధ, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కలెక్టర్ లక్ష్మీకాంతం, జిల్లా న్యాయమూర్తి వై.లక్ష్మణరావు, ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, మచిలీపట్నం మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్, తదితరులతో పాటు పలువురు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రముఖులు పాల్గొన్న వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను మంత్రులు దుశ్శాలువా, పూల దండలతో ఘనంగా సత్కరించారు. వివిధ శాఖల పరంగా సాధించిన పురోగతిని తెలియచేస్తూ సాగిన శకటాల ప్రదర్శన, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ముమ్మరంగా అన్వేషణ

ఈనాడు – అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగారం దోపిడీ కేసులో దర్యాప్తు చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే ఏడుగురు నిందితులను అరెస్టు చేయగలిగారు. ఇక మిగిలిన కీలకమైన నలుగురి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. పలు బృందాలతో రెండు రాష్ట్రాల్లో అన్వేషిస్తున్నారు. వీరిని కూడా వీలైనంత అరెస్టు చేసి కేసును త్వరగా ముగించాలని నగర పోలీసులు అడుగులు వేస్తున్నారు. గత నెల 11వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో విజయవాడలోని గోపాల్‌రెడ్డి రోడ్డులోని శంకర్ మన్నా బంగారం కార్ఖానాలోకి చొరబడి తుపాకులు, కత్తులు చూపించి దాదాపు 5 కిలోల బంగారు ఆభరణాలు, రూ. 2.5 లక్షల నగదు, అక్కడ పనిచేసే వారి నుంచి 3 సెల్‌ఫోన్లను తీసుకెళ్లారు. ఈ ఘటన రాష్ట్రంలో చర్చనీయాంశం అయింది. నగర పోలీసులు వెంటనే 102 మందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రంగంలోకి దించారు. అంతర్రాష్ట్ర ముఠా పనిగా తేల్చి వివిధ రాష్ట్రాలకు బృందాలను పంపించారు. వీరి కృషి ఫలించి కేవలం 12 రోజుల్లోనే ఏడుగురు నిందితులను అరెస్టు చేయగలిగారు. వీరి నుంచి 4.025 కిలోల బంగారు ఆభరణాలు, ఓ రివాల్వర్, రెండు పిస్టళ్లు, 3 కత్తులు, 5 మొబైళ్లు, 17 రౌండ్ల బుల్లెట్లు, కారును స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకుని తిరుగుతున్న మిగిలిన వారిని కూడా పట్టుకుంటే కేసు ఓ కొలిక్కి వస్తుంది. వేగంగా స్పందించిన పోలీసు బృందాలకు నగర కమిషనర్ సవాంగ్ ప్రత్యేకంగా నగదు పురస్కారాలను ఇటీవల అందించారు. ఈ ఘటనలో మొత్తం 11 మంది పాల్గొన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రత్యేక బృందాలతో రంగంలోకి దిగిన పోలీసులు ఉత్తరప్రదేశ్, ముంబయి, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి, తదితర రాష్ట్రాల్లో నిందితులను నీడలా వెంటాడి చివరకు తమిళనాడుకు చెందిన ఒకరిని, ముంబైకి చెందిన ముగ్గురు, యూపీకి చెందిన ఒకరిని, పశ్చిమ బంగకు చెందిన ఇద్దరిని అరెస్టు చేయగలిగారు. ముంబైలో నగర పోలీసులు ఏడుగురిని అరెస్టు చేసే సందర్భంలో ముంబయికి చెందిన సోను, యూపీకి చెందిన అవినాష్, లఖాన్ సింగ్, పప్పు అనే నలుగురు లేరు. అక్కడికి రావాల్సి ఉంది. ఏడుగురి అరెస్టుతో వీరంతా అప్రమత్తమై పారిపోయారు. ఇక అప్పటి నుంచి ఈ నలుగురి కోసం ముమ్మరంగా అన్వేషిస్తున్నా దొరకడం లేదు. పలుసార్లు దొరికినట్లే దొరికి త్రుటిలో తప్పించుకున్నారు. వీరి కోసం అక్కడి పోలీసులు కూడా గాలిస్తున్నారు. వీరి వద్ద రూ. 2.5 లక్షల నగదు, దాదాపు కిలో బంగారం ఉంది. నాలుగు ప్రత్యేక బృందాలు ముంబయి, యూపీలో తీవ్రంగా వెతుకుతున్నారు. సెల్‌ఫోన్లను కూడా వాడకుండా పోలీసులకు సవాల్ విసురుతున్నారు. వీరిలో ఇద్దరు అత్యంత కరుడుగట్టిన నేరస్థులు. ప్రస్తుతం గాలింపు ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో సాగుతోంది. వీలైనంత త్వరలో మిగిలిన వారిని కూడా పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

రైతు శ్రేయమే ధ్యేయం

▲ ఉత్పత్తి, ఎగుమతులకు ఈ ప్రదర్శన వేదిక

▲ ఉద్యాన, నర్సరీ మేళాను ప్రారంభించిన యనమల రామకృష్ణుడు







విజయవాడ : రైతుల ఆర్థికాభివృద్ధి పెంచాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. నగరంలోని సిద్ధార్థ కాలేజీ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆవరణలో రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏర్పాటు చేసిన సేంద్రియ, నర్సరీ ప్రదర్శన-2017ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఉద్యాన పంటలైతే నష్టాలు తక్కువగా ఉండటంతో పాటు ఆదాయం రెట్టింపు ఉంటుందని చెప్పారు. ఇందులో భాగంగానే గత మూడేళ్లలో ఉద్యాన పంటల సాగు, బిందుసేద్యానికి రూ.2,032 కోట్లు కేటాయించారన్నారు. విదేశాలలో నిర్వహించే పారిశ్రామిక ప్రదర్శనలకు దీటుగా ఈ ఉద్యాన ప్రదర్శనను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిచారు. సేంద్రీయ పంటలతో అనారోగ్య పరిస్థితుల నుంచి జనం బయట పడే అవకాశం ఉందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ ఏ పండు తిన్నా ప్రజలు అనారోగ్యంపాలవుతున్నారని, దీన్ని నివారించడానికి సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలే ఆధారమవుతున్నాయన్నారు. ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి మాట్లాడుతూ సేంద్రీయ పంటలు, నర్సరీల ఉత్పత్తులు, ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఐఐ, ఐకోవా(ఐ.సి.సి.ఓ.ఏ)ల సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. విజయవాడ మేయర్ కొనేరు శ్రీధర్, ఉప మేయర్ గోగుల వెంకట రమణ, ఉద్యానశాపుప సంచాలకుడు జి.హనుమంతురావు, సీఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి జ్యోతికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులకు సంబంధించిన యాప్ విడుదల : రైతు నేస్తం ఆధ్వర్యంలో సేంద్రీయ ఉత్పత్తులకు సంబంధించి తయారు చేసిన యాప్‌ను మంత్రి యనమల రామకృష్ణుడు విడుదల చేశారు. దీనిని అన్ని ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్‌లో 'రైతునేస్తం' అని టైప్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దీనిలో సేంద్రీయ వ్యవసాయానికి సంబంధించిన వివరాలను పొందుపరిచినట్లు రైతు నేస్తం నిర్వాహకులు చెప్పారు.



ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి యనమల, జెడ్పీ చైర్‌పర్సన్ అనూరాధ, విజయవాడ నగర మేయర్‌శ్రీధర్‌లు



ప్రదర్శనలో కూరగాయలు



ఎక్స్‌పోలో ఉంచిన పూలమొక్కలు

ఇంద్రకీలాద్రిపై కృష్ణాష్టమి సందడి

వైభవంగా ఉట్టి కొట్టే కార్యక్రమం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై కృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలను మంగళవారం నిర్వహించారు. ఆశీర్వచన మండపంలో రాధాకృష్ణుల విగ్రహాన్ని ఉంచి రుత్వికులు పూజలు చేశారు. రాజగోపురం ప్రాంగణంలో మహిళా కళాకారిణులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రత్యేక వేషధారిణలో ఉన్న యువతులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు ఆసక్తిగా కార్యక్రమాన్ని తిలకించారు.

★ పాతబస్తీ శ్రీకృష్ణ ప్రార్థనా సంఘం ఆధ్వర్యంలో కృష్ణ భగవానుడి విగ్రహానికి గోక్షీరాభిషేకాన్ని నిర్వహించారు. పండితులు భగవద్గీత 18 అధ్యాయాల పారాయణ చేశారు. రుక్మిణీ కృష్ణుల కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ మూర్తులను అలంకరించిన రథంపై ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోకవరపు మురళీకృష్ణ, గుడిపాటి పాపారావు, మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొనగళ్ల విద్యాధరరావు, శింగంశెట్టి పెదబ్రహ్మం పాల్గొన్నారు.



ఇంద్రకీలాద్రిపై నేత్రపర్వంగా ఉట్టికొట్టే కార్యక్రమం



హరేకృష్ణ మూవ్‌మెంట్ నిర్వహించిన కార్యక్రమంలో విశ్వరూప దృశ్యం

హరే కృష్ణ.. హరే కృష్ణ

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: హరే కృష్ణ మూవ్‌మెంట్, అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను బెంజిసర్కిల్ సమీపంలోని వేదిక కల్యాణ మండపంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించిన వేదికపై రాధా, కృష్ణుల విగ్రహాలు, నితై గౌరంగ విగ్రహాలు, హరే కృష్ణ మూవ్‌మెంట్ వ్యవస్థాపకులు ఏసీ భక్తి వేదాంత స్వామి ప్రభుపద విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఉయ్యాలలో లడ్డూ గోపాల్‌ను ఉంచి కీర్తనలు పాడారు. ఉదయం హరినామ సంకీర్తన చేశారు. పంచామృతి, పంచగవ్య, పంచ ఔషధ, పంచఫల, 20 రకాల పూలతో పుష్ప వృష్టితో మహా అభిషేకం జరిపారు. 108 కలశాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. 108 రకాల మిఠాయిలు, ఫలహారంతో నైవేద్యం సమర్పించారు. అనంతరం పిల్లలకు రాధాకృష్ణుల వేషధారణ పోటీలు, డ్యాన్సులు, నృత్యాలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ నగర అధ్యక్షులు మహావిష్ణు దాస, ప్రజలు పాల్గొన్నారు.

ఏరీస్ స్టాల్ ప్రారంభం

పటమట, న్యూస్‌టుడే: నగరంలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ కమ్ నర్సరీ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన ముంబయికు చెందిన ఏరీస్ ఆగ్రోలిమిటెడ్ స్టాల్‌ను ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు మంగళవారం ప్రారంభించారు. ఏరీస్ అందిస్తున్న ఉత్పత్తులను మంత్రి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు ఐదు రకాల నూతన ఉత్పత్తులను కూడా మార్కెట్‌కు విడుదల చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ కోనేరు శ్రీధర్, జెడ్పీ ఛైర్ పర్సన్ గద్దె అనూరాధ, హార్టికల్చర్ కమిషనర్ చిరంజీవి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ పథకం బలోపేతానికి పోరాటమే శరణ్యం



మాట్లాడుతున్న సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు హేమలత, వేదికపై వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : ఐసీడీఎస్ పథకాన్ని బలోపేతం చేసేందుకు లబ్ధిదారుల సహకారంతో పోరాటం చేయాలని సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు హేమలత అన్నారు. విజయవాడ గవర్నర్‌పేట మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో అంగన్‌వాడీ కార్మికులు, సహాయకుల సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని, కేంద్రం ఏటా ఐసీడీఎస్‌కు కేటాయించే నిధుల్లో కోత విధిస్తోందన్నారు. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రైవేటుపరం చేసే యోచనలో ఉందని విమర్శించారు. రాబోయే కాలంలో అన్ని కార్మిక సంఘాలు కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నవంబరు 9 నుంచి 11వ తేదీ వరకు దిల్లీలో అన్ని కార్మికసంఘాలు కలిసి ఆందోళన చేపడతున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్మికుల సంఘం కూడా ఆందోళనలో పాల్గొనాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, సెంటర్ల విలీనం ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి క. సుబ్బరావమ్మ, రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, గౌరవాధ్యక్షులు పి. రోజా, రాష్ట్ర నాయకులు కె.వీరలక్ష్మి, ఎంసి హెచ్. సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

శ్రీనటరాజ్- రతీమన్మథులు **రేవతి-** గౌతమ్‌నంద **మినీరేవతి-** నిన్నుకోరి **శ్రీవినాయక్-** జయ జానకినాయక **సిరికృష్ణ-** లై **సిరివెంకట్-** ఫిదా **వెంకటేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి **రాంశాంతి-** నక్షత్రం **రామరాజు-** -టాయ్‌లెట్ **బృందావన్-** దువ్వాడ జగన్నాథమ్

మచిలీపట్నం

రైతుబజారు కూరగాయల ధరలు (నిన్నటివి)

కిలో రూపాయల్లో.. వంగ 26, బెండ 16, దొండ 14, టమాట 39, సొర 07, 06, దోస 14, బంగాళదుంప14, పచ్చిమిర్చి 18, బీర 12, బీట్‌రూట్ 22, బీన్స్ 56, అలసందలు 20, చిలకడదుంప 26, క్యాబేజీ 18, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 14, కంద 24, కీరదోస 20, క్యాప్సికం 46, ఉల్లిపాయలు 22, క్యారెట్ 50, కొత్తిమీర 10, 05, గోరుచిక్కుడు 18

ముమ్వన్నెల రెపరెపలు

వాడవాడలా స్వాతంత్ర్య దిన వేడుకలు

స్వాతంత్ర్య దిన వేడుకలను మచిలీపట్నంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ముమ్వన్నెల పతాకం రెపరెపలాడింది. స్వరాజ్యసాధనలో ప్రాణాలర్పించిన జాతీయనాయకులను స్మరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.


గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బాబాప్రసాద్


రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ..


చలరాస్తా సెంటరులో


గుమస్తాల కాలనీలో..


క్రాసా ఆధ్వర్యంలో ...


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో


లేడీయాంప్తిల్‌లో జెండా వందనం చేస్తున్న సుప్రీం కోర్టు న్యాయవాది వికాస్‌బాన్సోడే


మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

న్యూస్‌టుడే-మచిలీపట్నం బృందం

కోనేరు సెంటరులో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగఫలంతో సాధించుకున్న భారతదేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ వీరుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని అన్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణ రావు మాట్లాడుతూ జాతీయ నాయకుల అడుగుజాడల్లో నడవడమే వారికిచ్చే నివాళి అని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నెలకుర్రులోని పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ అధ్యక్షుడు తలారి సోమశేఖరరావు జెండాను ఆవిష్కరించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో సూర్య నారాయణ,సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ వృద్ధులకు దుస్తులను పంపిణీ చేయడంతో పాటు ఉత్తమ పనితీరు ప్రదర్శించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కమిషనర్ జశ్వంతరావు తదితరులు పాల్గొన్నారు. చిన్నాపురం పీఏసీఎస్ కార్యాలయంలో చలమలశెట్టి వెంకటరమణారావు జెండా ఆవిష్కరణ చేశారు. పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయాల్లో.. మదరసాలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ని వెంకట్రామయ్య(నాని) జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ సిలార్‌దాదా, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు అచ్చాభా తదితరులు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బందరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామిశెట్టి ప్రసాద్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. 26 వార్డు చింతగుంటపాలెంలోని స్వాతంత్ర్య సమరయోధుడు బాసంకోట మల్లయ్య స్మారక స్థూపం వద్ద జాతీయజెండాను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. బుల్లెట్ ధర్మారావు, ఎండీ దాదా సాహెబ్,దిలీప్, జాన్ విక్టర్ బాబు,పి. మధు,ఎన్. కుమారి,ఇ. మణిబాబు ,తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ వాలిశెట్టి మల్లి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో మలకాపట్నంలో ఆప్ నాయకులు సమక్షంలో వేడుకలు నిర్వహించారు. గోల్కొండ హుస్సైన్,పలువురు పార్టీ శ్రేణులతో జాతీయ జెండాను ఆవిష్కరింపజేశారు

విద్యాసంస్థల్లో.. నోబుల్ కళాశాలలో ప్రిన్సిపల్ అనీలా జాతీయపతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు బాగా చదువుకోవాలనే సందేశాన్ని అందించారు. అనంతరం శాంతికపోతాలను ఎగురవేశారు. జార్జిస్టీఫెన్, జీబీ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో, ఎన్‌సీసీ ఆఫీసర్ శుభకర్ సారథ్యంలో కవాతు నిర్వహించారు. వెంకటేశ్వర కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటస్వామి జెండా ఎగురవేసి ప్రసంగించారు. సరస్వతి పాఠశాలలో వార్డు కౌన్సిలర్ బి. శ్రీనివాసరావు, జె. హరినాథ్‌బాబు, పంతం గజేంద్ర, ఎం. విశ్వనాథ్ తదితరుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలలో లంకిశెట్టి బాలాజీ జెండా ఎగురవేశారు. దేశాయిపేట పాఠశాలలో కౌన్సిలర్ మీర్‌అస్గర్ అలీ పతాకావిష్కరణ చేశారు. ప్రిన్సిపల్ నీరజ తదితరులు పాల్గొన్నారు. స్టార్ కళాశాలలో జెండాను ఆవిష్కరించిన అనంతరం ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ సమీపంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. లేడీయాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సుప్రీంకోర్టు న్యాయవాది వికాస్ బాన్సోడే, డైరెక్టర్ కొల్లు శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ దామోదర్, లంకిశెట్టి హరిబాబు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. తాళ్లపాలెం పంచాయతీ కార్యాలయంలో, షారోన్‌సొసైటీలో, హాస్టల్లో, పీహెచ్‌సీలో తాళ్లపాలెం సర్పంచి రవిశంకర్ త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు.


నెలకుర్రు పీఏసీఎస్ కార్యాలయంలో

వివిధ ప్రాంతాల్లో..

జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహం వద్ద విజయ కృష్ణ జనజాగృతి సంస్థ ఆధ్వర్యంలో పింగళి విగ్రహానికి పూలమాలలు వేశారు. పింగళికి భారత రత్న ఇవ్వాలని కోరారు. సికినం కాళిదాసు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, ఆదినారాయణ, రాజు, శ్రీనాథ్‌లు పాల్గొన్నారు. చలరాస్తా సెంటరులో సాయిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో గుడివాడ గున్నయ్యశెట్టి పతాకావిష్కరణ చేశారు. ఆయూబ్‌బేగ్, మౌలాలి, శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు. టౌన్‌హాలులో ట్రస్టు బోర్డు ఛైర్మన్ చిన్నం శివ ఆధ్వర్యంలో గొర్రెపాటి గోపీచంద్ పతాకావిష్కరణ చేశారు. మాణిక్యాలరావు, బొర్రా విఠల్, లంకిశెట్టి నీరజ, ఇలియాస్‌పాషా తదితరులు పాల్గొన్నారు. గోల్డ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో చంద్రశేఖర్ జెండా ఆవిష్కరణ చేశారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. గోకవరం పంచాయతీ రెడ్డిపాలెంలో బాబాదర్బారులో బిస్మిల్లా బాబా ఆధ్వర్యంలో పలువురు గ్రామ పెద్దల సమక్షంలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. డా. నాగేశ్వరరావు, కాలేషా, దావీద్ రెడ్డి శ్రీరాములురెడ్డి, సయ్యద్‌బాజీ, శ్రీను, షేర్ అలీలు పాల్గొన్నారు. చిన్నాపురంలో మాధవన్ పూజ్యశ్రీ అవేర్ ఆసుపత్రిలో ఉడత్తు శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణ చేశారు. సంజయ్‌కుమార్, మాణిక్యం, కృష్ణ, ధనమణి, పరంజ్యోతి, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం

30లోగా నిర్మాణాలు పూర్తిచేయండి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 30లోగా అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా కార్యదర్శులు చురుకైన పాత్ర వహించాలని ఎంపీడీవో కళావతి ఆదేశించారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యదర్శుల సమావేశంలో వ్యక్తిగత మరుగుదొడ్ల అంశంపై సమీక్షించారు.



కల్యాణ గుణశీలుడు శ్రీకృష్ణుడు

వైభవంగా జన్మాష్టమి వేడుకలు



గోపికా కృష్ణులతో అతిథులు

మచిలీపట్నం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సకల చరాచర మూలాధారమైన శక్తి కలిగిన శ్రీకృష్ణుడు కల్యాణ గుణశీలుడని రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. పట్టణ పురపాలక సంఘ ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మంగళవారం తితిదే కల్యాణ మండపంలో నిర్వహించిన శ్రీకృష్ణ జనాష్టమి వేడుకల్లో యనమల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు శ్రీకృష్ణుడి గుణగణాలు, కృష్ణాష్టమి విశిష్టతలను తెలియజేశారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు,



రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

పురపాలక సంఘ అధ్యక్షుడు బాబాప్రసాద్, మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహోత్సవాల్లో భాగంగా శ్రీకృష్ణ పూజ, భారతీ పుష్పాభిషేకాలను చేపట్టారు. వాసుదేవ కోలాట భజన మండలి సభ్యులు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. బాలగోకులంలో రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు కనువిందు చేశారు. మంత్రి రవీంద్ర ఆనందోత్సాహాలతో ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొనగా యువత



ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన



ఉత్సాహంగా ఉట్టికొడుతున్న మంత్రి

ఆనందోత్సాహాలతోసందడి చేశారు. కార్యక్రమంలో గొర్రిపర్తి పాపరాజుతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఇంగ్లీషుపాలెంలో యాదవ యూత్ ఆధ్వర్యంలో జరిగిన జన్మాష్టమి వేడుకల్లో మాజీ శాసనసభ్యుడు పేర్ని వెంకట్రామయ్య(నాని) వేమూరి నాగార్జున, బొర్రా విఠల్, లంకా సూరిబాబు, చిటికెన నాగేశ్వరరావు, పాలసాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిలకలపూడిలో వైభవంగా జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. జవ్వారుపేటలో జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఆగమ క్రతువులు

మచిలీపట్నం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని కాలేఖాన్‌పేట విజయగణపతి స్వామి ప్రతిష్ఠ మహాకుంభాభిషేక మహోత్సవంలో భాగంగా మంగళవారం భక్తిశ్రద్ధలతో ఆగమ క్రతువులను నిర్వహించారు. ఆలయ కమిటీ, భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భాగంగా వేద పండితులు చతుర్వేత పారాయణం నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల కవాతు



కవాతులో పాల్గొన్న విద్యార్థులతో ప్రజాప్రతినిధులు

మచిలీపట్నంసాంస్కృతికం,న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో బ్రిగేడ్‌స్కూల్ విద్యార్థులు చేసిన కవాతు ఆహుతులను ఆకట్టుకుంది. సైనిక దుస్తుల్లో ఉన్న ఈ విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జడ్పీఛైర్‌పర్సన్ తదితర ప్రముఖులు ఈ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

మృతుడి నేత్రాలు దానం

భాస్కరపురం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని దేశాయిపేట గడ్డిబజారుకు చెందిన మలపాక సత్యమూర్తి సోమవారం మృతి చెందారు. ఆయన నేత్రాలను స్వీకరించాల్సిందిగా వైజ్‌మెన్ క్లబ్‌కు కుటుంబసభ్యులు సమాచారం అందించారు. మంగళవారం వైద్యుడు ఉడత్తు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేత్రాలను స్వీకరించి హైదరాబాద్‌లోని వాసన్ ఐకేర్‌ను తరలించారు. కార్యక్రమంలో దేవరపల్లి సుధాకర్, బృందావనం శ్రీనివాసాచార్యులు, కుటుంబసభ్యులను అభినందించారు.

క్విట్ ఇండియా ఉద్యమం మహోజ్వల ఘట్టం



చర్చావేదికలో పాల్గొన్న గోపు సత్యనారాయణ

(కానూరు)చిలకలపూడి, న్యూస్‌టుడే: క్విట్ ఇండియా ఉద్యమం మహోజ్వల ఘట్టమని ఏఎంసీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని కానూరు గ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమంపై సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచి గోపు వెంకటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణన్, కొక్కిలిగడ్డ ప్రభుదాసు, పీతా రాము, మోపిదేవి రాంబాబు, గోపు వెంకటరమణ పాల్గొన్నారు.

సుల్తానగరంలో.. గ్రామ సర్పంచి మాట్టా వెంకటదాసు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎల్ఐసీ ప్రాంగణంలో కొర్ల ప్రభాకర్‌కు జీవిత బీమా సంస్థ బంగారు పతకాన్ని బహుకరించి సన్మానించింది పలువురు వక్తలు ప్రభాకర్ సేవలను కొనియాడారు.

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు



జిల్లా ఆసుపత్రిలో

గొడుగుపేట,న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఫలాలు అన్నివర్గాలకు చేరువచేసేలా అందరూ సమన్వయంతో కృషిచేయాలని జిల్లా ప్రధానన్యాయమూర్తి వై.లక్ష్మణరావు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో ఆయన జాతీయపతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. న్యాయమూర్తులు డా.ఎం.రామకృష్ణ, ఎస్.రజని, మల్లికార్జునరావు, ఎస్ఎస్ఎస్ జయరాజు, పీఆర్‌రాజీవ్, వెంకటేశ్వరెడ్డి, మహ్మద్‌షరీఫ్, సోనీ, పీపీ ఎంపీ కొండయ్య, ఏపీపీలు లంకె వెంకటేశ్వరరావు, కొనకళ్ల రాధాకృష్ణ, వన్నెంరెడ్డి శ్రీనివాసరావు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్‌లో : అంకితభావంతో విధులు నిర్వహించాలని జిల్లాకలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. కలెక్టరేట్‌లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. జేసీ-2 మార్కండేయులు, డీఆర్వో వేణుగోపాలరెడ్డి, ఏవో మూర్తి తదితరులు పాల్గొన్నారు. జిల్లాపరిషత్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ జెండా ఆవిష్కరించారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఏఎస్పీ బీడివి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న ఎస్పీ త్రిపాఠి

కృష్ణా విశ్వవిద్యాలయంలో ఉపకులపతి సుంకర రామకృష్ణారావు జెండా ఆవిష్కరించారు. . రిజిస్ట్రార్ డి.సూర్యచంద్రరావు, ప్రిన్సిపల్ వైకే సుందరకృష్ణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న వీసీ రామకృష్ణారావు

జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్లనారాయణలు జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్‌ఛైర్మన్ తలారి సోమశేఖర్, సభ్యులు అజీమ్, అంగర తులసీదాసు, రాజు, ఉమామహేశ్వరరావు, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ జయకుమార్, అల్లాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాపౌరసంబంధాల కార్యాలయంలో డీపీఆర్వో ఎస్వీ మోహనరావు జెండా ఆవిష్కరించగా ఏపీఆర్వో శ్రీనివాసరావు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

సింగిల్‌హ్యాండ్ డ్రైవింగ్ Dec 2014 Model 8500 KM తిరిగిన ఆటోగేర్ Celerio కొత్తదనం కూడా మాయని కారు 3,90,000/- అమ్మబడును. ✆ 90104 52973.

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ & మూతలు తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరకు కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 98483 43452.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెII 20 వేలు పైగా ఆII, బై బ్యాక్ అగ్రిమెంట్. సైకి ఇంజినీరింగ్ కంII, విజయవాడ. 88972 67259.

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సంII బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎంII ప్రైII, ✆ 82978 57528.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

EDUCATION

HOME TUITIONS

హ్యాపీ హోమ్ ట్యూషన్స్ - KG - PG, Inter, CA- CPT, IIT, JEE Mains, Eamcet, NEET, UG, PG, MBA, MCA. ట్యూటర్స్‌కి వెల్‌కం. ✆ 78938 63481.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

PEST CONTROL

చెదల నివారణకు భారతదేశం పెస్ట్ కంట్రోల్ చెదలకు 5 సం.లు; బల్లులు, బొద్దింకలకు 6 నెలలు, వాసనలేని, మరకలు పడనివి, VIJ. ✆ 94411 06194, 98669 30889.

INDUSTRY

INDUSTRIAL SHED

Industrial Shed With 53 Hp Power, 4000sqft Built-up, 500sqy, at IDA Guntur For Sale. cont: 9393604144

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ సాయి జ్యోతిష్యాలయం జ్యోతిష్యం అంటే కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేదికాదు. పుట్టుకతో వచ్చిన హస్త నుదుటిరేఖలు (తలరాతలు) బట్టిచెప్పేదే జ్యోతిష్యం. స్త్రీ/పురుష సంప్ర: 87905 74488.

వివాహ/ ఉద్యోగ/ ఆరోగ్య/ సంతాన/ వాస్తు మొII జీవిత సమస్యలు, తప్పిపోయినవారి ఆచూకీ తేదీతో సహా ఖచ్చిత ఫలితాలకు, పరిష్కారానికి సంప్రII ఆదిత్య నారాయణ, విజయవాడ-3, ✆ 95425 54554.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గంIIలు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గంII మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

L&T హైటెక్ సిటీ వెనుక 150, 285 చ.గ.ల్లో ఇండిపెండెంట్, డ్యూప్లెక్స్ హౌస్‌లు మరియు 36 లక్షలుకే 2 BHK ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్. బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 88856 82299.

పటమట NSM స్కూల్‌కి అతిదగ్గర్లో ఫుల్లీ ఫర్నిష్డ్, 3 BHK ఫ్లాట్స్ మరియు 100 చ.గ.లు ప్లాట్లు అమ్మబడును. ✆ 74161 61515.

FLAT FOR SALE

NTR హౌసింగ్ ప్రీమియం అపార్ట్‌మెంట్స్ విజయవాడ బందరు రోడ్డుకు అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సదుపాయాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్రII 92464 82022, 94401 20033, 73372 43565.

పోరంకి బందరురోడ్డుకి దగ్గరగా SGR టవర్స్ నందు 38 లII నుండి 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. ✆ 92489 31111.

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌIIతో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

41 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చIIగIIలో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌకIIతో అమ్మకం. ✆ 80961 23123.

120 చ.గ.లలో G+2 RCC 2 B/R బిల్డింగ్, SIHS Colony, 5th Cross, Q. No. 82, Vidyadharapuram, VJA-12. Cont: 98481 06118.

PLOT FOR SALE

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 92464 60822.

ఓంకారేశ్వర్ హౌసింగ్ రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహనిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర. ✆ 83670 55599.

REPAIRS

Samsung, Sony, L.G. LED/ LCD అన్ని కంపెనీల T.V. లను మీ ఇంటివద్దకే వచ్చి రిపేరు చేయబడును. (పానల్ రిపేరు) మరియు మా వద్ద పాత T.V లు అమ్మబడును/ కొనబడును. కేశవ ఎలక్ట్రానిక్స్. ✆ 0866-6637555, 93932 63555, 93929 96599.

TO-LET

2BHK ఇండిపెండెంటు ఇల్లు గోసాల పంచాయతీ ఆఫీస్‌కు దగ్గర, M.B.M.R కాలనీలో 5000/- అద్దెకు కలదు. ఉద్యోగస్థులకు మాత్రమే. ✆ 80084 15242.

COMMERCIAL

విజయవాడ బెంజికంపెనీ దగ్గర NH ప్రక్కన శ్రీ రామ్‌నగర్ నందు 4200 Sft గోడౌన్స్‌కు, కార్పోరేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. Ph.No. 9908046666, 9705977715.

SECONDS SALE

శ్రీ బాలాజీ ట్రేడర్స్ పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

JOBS

ప్రముఖ కంటి ఆసుపత్రి కొరకు యంగ్ లేడీ రిసెప్షనిస్ట్, నర్సు (GNM) PRO & ఆయా కావలెను. ఆకర్షణీయమైన జీతం. 16, 17, 18, 19, 20 తేదీలలో ఇంటర్వ్యూకి హాజరు కావలెను. టైమింగ్స్ 9AM - 8PM. ✆ 94413 64655, 0866-2433791.

JSK Technologies Hiring Web Reseachers & Marketing Exe. Salary CTC 84,000 to 1,80,000 Per Annum. ✆ 0866 - 2476288.

Wanted Centre Associate at Grow PWD VIJ, Preferable MSW (or) 2 + Exp in Marketing. vacancys.india@gmail.com ✆ 70329 01647.

B.Tech Civil/ Mech/ EEE/ EC (Freshers) Accountants. Exp, Hardware & Net Working/ ITI/ Diploma/ Admin Comp - Operators. ✆ 76590 33855.

Wanted Field/Marketing Executives for Bank Loans, Q:10th, Inter, Degree. Contact with your Resume. Cell: 96429 55788.

Wanted Senior Audit Assistant. B.Com/ M.Com, 2-5 Years Experience. Computer Knowledge for a Reputed C.A Firm in VJA-2. Mail: rao_maddula@yahoo.com ✆ 98481 47063.

A Leading Abroad Educational Company Requires 1. Marketing Executives-3, Telecallers-5. Eligibility Any Degree. Attractive Salary & Incentives. Cont: 94941 11144, 88856 41144.

Wanted Sales Executives. Q: Any Degree/ MBA. ★ Plot No. 34, KP Nagar, VJA. ✆ 99499 79444.

English Social & Mathematics Teachers ★ Study Room Incharges and Computer Teachers. Cont: M.K. Gandhi School, Labbipet. ✆ 85199 51666.

Data Entry Operators (FEM): Typing Speed WPM/ 40 to 60. Salary: 6K to 8K/ Home based Projects on Monthly Payments. ✆ 81064 28630/ 95538 91525.

Urgently Required Telecallers for UK & US BPO Callcenter. Note: This is not a Consultancy. Call: 97055 95849, 99894 77420.

కంప్యూటర్ ఉన్నవారికి Online Home based డేటా ఎంట్రీ (టైపింగ్) వర్క్సు కలవు. డైలీ పేమెంట్స్ కలవు. No Targets. ✆ 90591 00048.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, విజయవాడ, గుంటూరు, మంగళగిరిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కంIIలో హెల్పర్స్, ప్యాకర్స్, సెIIగార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీII 12,600/- to 18,000/- ✆ 9121572916.

వినాయక్ థియేటర్ సినిమాహాల్‌లో బుకింగ్ & క్యాంటీన్‌లో చేయుటకు క్లర్క్సు కావలెను. జీతం: 7 వేలు, 10th పాస్, ఓనర్: Dr. గాంధీ గారిని సంప్ర. ✆ 81062 13825.

Airtel సంస్థనందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Opp: SBI, గాంధీనగర్. ✆ 99084 42541, 96765 40172.

ప్రముఖ గైనిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు GNM, ANM మహిళా అభ్యర్థులు మరియు ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 93973 41745.

ప్రముఖ Ad ఏజెన్సీలో పనిచేయుటకు ఫొటోషాప్ డిజైనర్, Tata Ace డ్రైవర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, వెల్డర్ కావలెను. సంప్ర: 98665 01439.

డాటా ఎంట్రీ వర్క్సు. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్సు కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూII 80/-. సంప్రII 8523087027.

బావూజిపేటలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, జీ: 9 వేలు 4 W/Off 9 గంII డ్యూటీ, వ: 22-45, 10th P/F 1st కే శాలరీ. ✆ 97001 39558, 73960 62532.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అపార్ట్‌మెంట్స్ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన అభ్యర్థులు కావలెను. శాలరీ & ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కలవు. ✆ 91000 83333.

Kotak Bank అనుబంధ సంస్థలో మేనేజర్స్, టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వ: 27 to 60 Yrs. జీతం + ఇన్సెంటివ్స్ 50 వేలు వరకు. ✆ 80087 29735.

మా స్టోరు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ డెలివరి బాయ్స్ కావలెను. విజయవాడ లోకల్ వారికి ప్రాధాన్యత సంప్ర: 7032900500.

విజయవాడలోని ప్రముఖ హోటల్‌నందు పనిచేయుటకు అనుభవంగల రిసెప్షనిస్ట్సు కావలెను. వెంటనే సంప్రదించండి: ✆ 70955 37777.

1టౌన్, హోల్‌సేల్ ఆటోమొబైల్ షోరూంలో పనిచేయుటకు Tally వచ్చి, అనుభవం ఉన్న ఎకౌంటెంట్ కావలెను. ✆ 98498 35616.

ప్రముఖ ఆటోమొబైల్ ఫైనాన్స్ కం.లో పనిచేయుటకు లేడీ టెలీకాలర్ అ: ఇంటర్/ డిగ్రీ. సంప్ర: కీర్తి ఫైనాన్స్, 1వ లైను, భావాజీపేట, విజయవాడ- 3. సంప్ర: 91330 25777, 92469 22778.

మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్ వర్క్సు రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారంవారం పేమెంట్స్. Qul: 10th+ VJA. ✆ 79938 21967, 88977 64285.

కారు డ్రైవర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. మరియు కారు డ్రైవింగ్‌తోపాటు ఆఫీసుపని కూడా చేయువారికి ప్రాధాన్యత. సంప్రదింపు ఫోన్: 98491 20202.

అర్జెంట్‌గా ప్రముఖ సంస్థలలో వర్క్‌చేయుటకు అనుభవం గల Tally పర్సన్స్ (F), సిస్టమ్ ఆపరేటర్ (M/F), డెలివరీ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్సు, హౌస్‌కీపింగ్ (M/F) కావలెను. ✆ 85200 04673.

ప్రభుత్వ అనుబంధ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. జీ: 5-25 వేలు, వ: 25+, ఖాళీలు: 10, అ: 10 ఆపైన, టైం 10-4 PM. ✆ 83748 43332, 97052 71010.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రోII 7200/- 10-9 & 15-9 ★ కాశిమినిటూర్, కాశి ,ప్రయాగ. 3రోII వII భోII 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 7674806567

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో

నేడు దుర్గగుడి ఈవోతో ఫోన్ ఇన్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై సెప్టెంబరు 21 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, దర్శన సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు, అభివృద్ధి పనులు, ప్రస్తుతం భక్తులు పడుతున్న ఇక్కట్లు తదితర సమస్యలను నేరుగా దుర్గగుడి ఈవో సూర్యకుమారి దృష్టికి తీసుకువెళ్లే అవకాశం 'ఈనాడు-ఈటీవీ' కల్పిస్తోంది. భక్తులు ఈ నెల 16వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుంచి 11 మధ్య దిగువ నెంబర్లకు ఫోన్ చేసి తమ సందేహాలను, సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్తే ఈవో నేరుగా సమాధానాలు చెబుతారు.

ఫోన్ చేయాల్సిన నెంబర్లు 0866-2494902, 2494904

సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

డీఆర్ఎం కప్ విజేత ఇంజినీరింగ్ జట్టు



ముఖ్యఅతిథి డీఆర్ఎం ధనుంజయులు నుంచి విన్నర్ షీల్డును అందుకుంటున్న ఇంజినీరింగ్ జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: డీఆర్ఎం ట్రోఫీని ఇంజినీరింగ్ జట్టు కైవసం చేసుకుంది. ద.మ.రైల్వే విజయవాడ డివిజన్ స్పోర్ట్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు రైల్వే మినీ స్టేడియంలో నిర్వహించిన 12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నీ మంగళవారం ముగిసింది. హోరాహోరీగా సాగిన తుదిపోరులో ఇంజినీరింగ్ జట్టు 19-25, 25-21, 15-12 తో మెకానికల్ జట్టుపై విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ముగింపు సభకు డీఆర్ఎం ఆర్.ధనుంజయులు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఏడీఆర్ఎం కె.వేణుగోపాలరావు, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ (ఆర్‌పీఎఫ్) ఎస్ఆర్‌గాంధీ, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్సు) ఎన్.అర్జునరావు పాల్గొన్నారు.

రైతుబజార్లలో కిలో ఉల్లి రూ.21

విజయవాడ సబ్‌కలెక్టరేట్: నగరంలోని రైతుబజార్లకు మంగళవారం 211 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెటింగు శాఖ అధికారులు సరఫరా చేశారు. సోమవారం వరకూ కిలో రూ.22ల ధర ఉన్న ఉల్లిని, మంగళవారం రూ.21లకే విక్రయించారు. ఒక లారీలోని 469 సంచుల ఉల్లి సరకును నగరంలోని రైతుబజార్లకు కేటాయించారు. వీటిలో స్వరాజ్యమైదాన్ రైతుబజారుకు 168 సంచులు, పటమటకు 151, కేదారేశ్వరపేటకు 100, భవానీపురానికి 30, పాయకాపురానికి20 సంచుల ఉల్లిని పంపిణీ చేశారు. ఏడీఎం రాజాబాబు, ఎస్ఎంఏ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

మాతృభూమిపై భక్తి విశ్వాసాలు ఉండాలి



వంశీకృష్ణను సత్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

సత్యనారాయణపురం: మాతృభూమిపై భక్తి, విశ్వాసాలు కలిసి ఉండి శత్రువుల బారినుంచి ఐక్యంగా కాపాడుకోవలసిన భాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాంజలి సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి హనుమంతరాయ గ్రంథాలయంలో పలువురు ప్రముఖులను సత్కరించారు. సత్కారం అందుకున్న వారిలో తుర్లపాటి కుటుంబరావు, ఘంటా నారాయణరావు, వంశీకృష్ణారెడ్డి, అల్లాఉద్దీన్, శ్రీనివాసరావు, లక్ష్మి సాయిప్రియ తదితరులున్నారు. ఈసందర్భంగా తుర్లపాటి కుటుంబరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించేందుకు ఎందరో మహానుభావులతోపాటు వేలాదిమంది ప్రజలు తమ ప్రాణాలను అర్పించారన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాస్,ప్రసాద్‌బాబు,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. చంద్రశేఖర్, తదితర గాయనీగాయకులు ఆలపించిన సంగీతవిభావరి శ్రోతలను అలరించాయి.

ఆనందం.. అంతలోనే ఆవిరి

నలుగురు కవల పిల్లల్లో ముగ్గురు మృతి


ఒకే కాన్పులో పుట్టిన నలుగురు కవల పిల్లలు. వీరిలో ముగ్గురు మృతిచెందారు

తిరువూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మరపురాని కానుకగా ఒకే కాన్పులో నలుగురు కవల పిల్లలు పుట్టారనే ఆ దంపతుల ఆనందం కొన్ని గంటల వ్యవధిలోనే ఆవిరైంది. వివాహమైన నాలుగేళ్లకు పుట్టిన నలుగురు శిశువుల్లో ముగ్గురు పురిటివాసన పోకుండానే తనువు చాలించటంతో ఆ కుటుంబంలో విషాదం అలముకుంది. కృష్ణా జిల్లా గంపలగూడెం మండలం కనుమూరుకు చెందిన వల్లిబోయిన భవానీకి ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మామునూరుకు చెందిన గంతాల రామకృష్ణతో వివాహమైంది. తొలి కాన్పు కావటంతో భవానీని ఇటీవల తల్లిదండ్రులు కనుమూరులోని పుట్టింటికి తీసుకువచ్చారు. మంగళవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావటంతో కుటుంబ సభ్యులు ఆమెను కాన్పు నిమిత్తం తిరువూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఉదయం 5 గంటల సమయంలో 20 నిమిషాల వ్యవధిలోనే భవానీ నలుగురు పిల్లలకు జన్మనిచ్చింది. సాధారణ కాన్పులో ఒక మగబిడ్డ, ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. నెలలు నిండకుండానే జన్మించటంతో బలహీనంగా ఉన్న పిల్లలకు ఉన్నత వైద్యం అందించాలని డాక్టర్ల సూచన మేరకు పిల్లలను విజయవాడలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పటంతో అక్కడి నుంచి వరంగల్ తరలిస్తుండగా మార్గంమధ్యలో ముగ్గురు ఆడపిల్లలు కన్నుమూసినట్లు మేనమామ వి.గోపి తెలిపారు. మగబిడ్డను తిరిగి తిరువూరులోని ఓ పిల్లల వైద్యశాలలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మగబిడ్డ పరిస్థితి కొంత ఆందోళనకరంగానే ఉందని వైద్యులు తెలిపారు. మృతిచెందిన ముగ్గురు పిల్లలను అంత్యక్రియలు చేయటానికి మామునూరు తరలించారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

పురస్కార గ్రహీతలను అభినందించిన ఎస్పీ త్రిపాఠి


ఎస్పీ అభినందనలు అందుకున్న పురస్కార గ్రహీతలు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఫలాలు క్షేత్రస్థాయికి చేరువైనప్పుడే నిజమైన సంపూర్ణత సిద్ధిస్తుందని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా పత్రాలు, సేవా పతకాలు పొందిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పాటు సేవాతత్పరత పెంపొందించుకుంటే తగు గుర్తింపు ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని.. దాన్ని గుర్తించి వెలికితీయడమే ప్రధానమని చెప్పారు. నిద్రాణంగా ఉండే నైపుణ్యాలను గుర్తించి తగు మెరుగులు దిద్దుకోవాలని సిబ్బందికి సూచించారు. పతక విజేతలను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన సిబ్బంది తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని కోరారు. శాఖాపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు వివిధ అవకాశాలున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఉత్తమ సేవా పత్రాలు పొందిన జిల్లాలోని పలువురు అధికారులు, సిబ్బందితో పాటు ఉగాది పురస్కారాల్లో భాగంగా ఉత్తమ సేవా పతకాలకు ఎంపికై వాటిని స్వీకరించిన నందివాడ ఏఎస్సై వై.బసవరాజు, గుడివాడ ఏఎస్సై ఎస్.స్వామిదాస్, నూజివీడు రూరల్ హెచ్‌సీ ఐ.సుబ్బారావు, సేవా పతకాలు పొందిన ఆర్.పేట ఏఎస్సై బేగ్, డీసీఆర్బీ హెచ్‌సీ బి.వి.సుబ్బారావు, డీఎస్బీ హెచ్‌సీ వి.జయరాంమూర్తి, బందరు ట్రాఫిక్ పీసీ ఎండీ అలీ, ఏఆర్ పీసీలు ఎస్.ఎ.అలీ, పి.నాగరాజు, కె.వి.పురుషోత్తమరావు, పెనుగంచిప్రోలు ఏఎస్సై ఎండీ జమీల్‌అహ్మద్, కృత్తివెన్ను ఏఎస్సై ఆర్.రంగనాథరావు, నందివాడ ఏఎస్సై బి.కృష్ణారావులను ఎస్పీ అభినందించారు.

రసవత్తర 'సినిమా'

దర్శకుడు అసభ్యంగా ప్రవర్తించారంటూ యువతి ఫిర్యాదు

కొద్దిసేపటికే మాట మార్పు

పటమట, న్యూస్‌టుడే: సినిమా షూటింగ్ కోసం వెళ్తుండగా దర్శకుడు తనపై అసభ్యంగా ప్రవర్తించాడని.. ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు మంగళవారం రాత్రి పటమట పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. దర్శకుడు, కథానాయకుడు తనను ఇబ్బందులు పెట్టారని మీడియాతో మొరపెట్టుకున్న కొద్దిసేపటికే.. అక్కడ సీను అంతా మారిపోయింది. యువతి కారును ప్రమాదానికి గురి చేసిన వ్యక్తి డబ్బులు ఇస్తానని ఇవ్వకపోవడంతో బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చినట్లు పటమట సీఐ వెల్లడించారు. సినిమా సీనును తలపిస్తున్న ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. సినిమాల్లో నటించే అవకాశం కల్పిస్తామని చెప్పి, మోసం చేశారని ఓ యువతి స్నేహితులు, సన్నిహితులు మంగళవారం రాత్రి మీడియాకు సమాచారం అందించారు. అనంతరం విజయవాడలోని పటమట పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధులతో హైదరాబాద్‌కు చెందిన యువతి మాట్లాడుతూ దర్శకుడు చలపతి 'అప్పుడు-ఇప్పుడు' పేరుతో సినిమా తీస్తున్నారని, ఆ చిత్రానికి కథానాయికగా తనను, కథానాయకుడిగా సృజన్‌ను తీసుకొన్నారని పేర్కొంది. సినిమా షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుందని, సినిమా షూటింగ్ కోసమని ఈ నెల 13వ తేదీ రాత్రి దర్శకుడు తనను భీమవరం రావాలని చెప్పారన్నారు. ఆ రోజు రైలులో వెళ్లాల్సి ఉన్నా, దర్శకుడు,


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న యువతి

కథానాయకుడు ఒత్తిడి చేయడంతో తన కారులోనే హైదరాబాద్ నుంచి భీమవరానికి బయల్దేరారని తెలిపింది. విజయవాడ శివారు నిడమానూరు సమీపంలోకి వచ్చేసరికి దర్శకుడు తనపై అసభ్యంగా ప్రవర్తించాడని, అడిగినందుకు తనను కొట్టారని, కారు వెనుక సీటులో పడేశారని యువతి చెప్పింది. తాను కారులో నుంచి ఎక్కడ దూకేస్తానోనని, వేగంగా నడుపుతూ వారు ముందు వెళ్తున్న లారీని గుద్దేశారని, కళ్లు తెరిచి చూస్తే ఆసుపత్రిలో ఉన్నానని వివరించింది. తర్వాత డైరెక్టర్ చలపతి వచ్చి మన్నించమని అడిగాడని, లేకపోతే భవిష్యత్తు దెబ్బతింటుందని తనను బెదిరించాడని పేర్కొంది. తర్వాత చిత్ర నిర్మాత ఊరికి తీసుకువెళ్లి షూటింగ్ అయిన తరువాత కారు ఎలా ఎక్కి వచ్చావో, అలాగే జాగ్రత్తగా పంపిస్తామని చెప్పారని, తనను ఫోన్ కూడా మాట్లాడుకోనివ్వలేదని వాపోయింది. తర్వాత వారికి తెలియకుండా తన స్నేహితులకు ఫోన్ చేస్తే, వారు ఉదయాన్నే వచ్చారని, వారి సహకారంతో తాను అక్కడి నుంచి వచ్చేశానని వెల్లడించింది. తనపై అసభ్యంగా ప్రవర్తించిన వారిపై శిక్ష పడాలని కోరుకుంటున్నాని చెప్పింది. దీనిపై రాతపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినట్లు వివరించింది. కొద్ది సేపటికి పటమట సీఐ దామోదర్ అక్కడికి చేరుకున్నారు. తొలుత యువతితో, తరువాత దర్శకుడు చలపతిని పిలిచి మాట్లాడారు. కొద్దిసేపటి తర్వాత యువతి స్నేహితులు వచ్చి ఫిర్యాదును ఉపసంహరించుకుంటున్నామని తెలిపారు. దీనిపై సీఐ దామోదర్‌ను సంప్రదించగా హైదరాబాద్ నుంచి సినిమా వాళ్లు భీమవరం సినిమాకు షూటింగ్‌కు వెళ్తున్నారని, వీరు ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న లారీని ఢీ కొందని తెలిపారు. తన కారు దెబ్బతినడంతో దానికి సంబంధించి డబ్బులు కడతామని చెప్పిన దర్శకుడు ఇవ్వడం లేదంటూ బాధితురాలు ఫిర్యాదు చేశారని, దానిపై 279 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం చలపతి పోలీసుల అదుపులోనే ఉన్నాడు.

విజృంభించిన విషజ్వరాలు

అప్రమత్తమైన యంత్రాంగం

కోకిలంపాడు, చౌటపల్లిలో వైద్యశిబిరాల ఏర్పాటు


కోకిలంపాడులో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరంలో బాలుడి వివరాలు అడిగి తెలుసుకుంటున్న వైద్యులు

కోకిలంపాడు, చౌటపల్లి(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని కోకిలంపాడు, చౌటపల్లిలో విషజ్వరాలు విజృంభించాయి. రెండు రోజుల వ్యవధిలోనే జ్వరాల తీవ్రత పెరగటం, ఒకరు డెంగీ లక్షణాలతో చికిత్స పొందుతున్న విషయం వెలుగుచూడటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆరోగ్యశాఖ, పంచాయతీల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు ప్రారంభించారు. గ్రామాల్లో మురుగునీటి నిల్వలతో పాటు నివాసగృహాల్లో సైతం దోమల నివారణకు మలాథియాన్ మందు పిచికారీ మంగళవారం ముమ్మరంగా చేపట్టారు. వీధులను శుభ్రం చేసి బ్లీచింగ్, సున్నం చల్లించారు. ఇంటింటికి వెళ్లి ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ జ్వరపీడితుల వివరాలను ఆరోగ్యశాఖ సిబ్బంది సేకరించారు. ఇప్పటికే పలువురు జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడి తిరువూరు, చినఆవుటుపల్లి వైద్యశాలల్లో చికిత్స పొందుతుండటంతో కోకిలంపాడులో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. రాజుపేట పీహెచ్‌సీ వైద్యాధికారిణి యశస్విని వైద్యపరీక్షలు నిర్వహించారు. వ్యాధినిర్ధారణ నిమిత్తం పలువురి నుంచి రక్తనమూనాలు సేకరించారు. ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో వి.వరప్రసాద్ గ్రామంలో పరిస్థితిని పర్యవేక్షించారు. ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశమై ప్రజల ఆరోగ్య పరిస్థితి, పారిశుద్ధ్యం మెరుగుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జ్వరాల తీవ్రత ఎక్కడున్నా తక్షణం వైద్యశిబిరాలు నిర్వహించాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 74, రిటైల్ ధర - 88, చికెన్ విత్ స్కిన్ -123 చికెన్ స్కిన్‌లెస్ - 145
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 79, 86, 96, చికెన్ విత్ స్కిన్- 154, చికెన్ స్కిన్‌లెస్- 164

నెక్ కోడిగ్రుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.57 పైII. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

గోసంరక్షణ ముసుగులో దాడులు తగదు: ఓపీడీఆర్


మాట్లాడుతున్న భాస్కరరావు

గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: కేంద్రంలో భాజపా ప్రభుత్వం గోసంరక్షణ పేరిట మైనారిటీలు, దళితులపై దాడులకు పాల్పడడం సరి కాదని ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కరరావు అన్నారు. మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరిట భూసేకరణ చట్టం-2013 లాంటి ప్రజాస్వామిక చట్టాలను ఉల్లంఘించి పర్యావరణ వినాశక, జీవన విధ్వంస ప్రాజెక్టులను నిర్మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బూటకపు ఎన్‌కౌంటర్లు, లాకప్ డెత్‌లు, జైల్లో చిత్రహింసలు పెట్టడం సరికాదన్నారు. హిందీ భాషను దేశభాషగా అభివర్ణిస్తూ ఇతర భాషలను తక్కువ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఆంగ్ల భాషను ఏకైక అనుసంధాన భాషగా గుర్తిస్తూ చట్టం చేయాలని కోరారు. సమావేశంలో ఓపీడీఆర్ నాయకులు ఎస్.మనోహర్, సాంబశివరావు, బి.నరసింహా, ఆర్.రామ్‌కుమార్, టి.ఈశ్వర్, ఎం.డి.భాషా, వివేక్‌రంజన్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి తరలిరాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం





కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేదిక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. .శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు. ఈనాడు,తిరుపతి

ఐకమత్యమే మహా బలం



ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి సెల్యూట్ కొడుతున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



వేంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11 సెప్టెంబరు*

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: **5 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.ibps.in**

ఉద్యోగాలు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:

29 సెప్టెంబరు

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

Mail your feedback to

pratibhadesk@eenadu.net

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యుమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడెమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$ 4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7 4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15 4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64 4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134 4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000 4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350 4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950 4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40 4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60 4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000 3) Rs.3,500 4) Rs.3,800 5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56 4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90 4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110° 4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58 4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T

R < Y; U ≥ E

C > R < Y

Y > R ≤ E ≤ U

C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True

II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True

II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S

C ≤ B > Z

P ≥ R = B > Z

Z < R = B ≤ S

C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True

II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.


From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):



21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔ ✕ II. ✕ ✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

ఇలాగైతే..

పర్యాటక క్షోభ

ప్యాకేజీల రూపకల్పనలో వెనుకంజ

దృష్టి సారించని అధికారులు

పర్యాటకులను ఆకర్షించని అమరావతి









వివిధ పనుల నిమిత్తం ప్రజలు ఎక్కువగా రాష్ట్ర రాజధానికే వస్తుంటారు. ఇతర ప్రాంతాల నుంచి సందర్శకులు కూడా రాకపోకలు సాగిస్తుంటారు. అలా వచ్చిన వారు ఇక్కడ బస చేసి చుట్టుపక్కలున్న సందర్శనీయ ప్రదేశాలను తిలకించేందుకు ఉత్సుకత చూపిస్తారు. ప్యాకేజీలు కూడా ఉంటే వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తారు. కానీ అమరావతిలో మాత్రం ప్యాకేజీలు మచ్చుకైనా కానరావు. కనీసం పర్యాటక శాఖకు వెబ్‌సైట్‌లో వెతికినా ప్యాకేజీల ఊసే లేదు. రాజధానుల నుంచి ఆ రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలను తిలకించేలా అనేక ప్యాకేజీలు అమలవుతున్నట్లు అంతర్జాలంలోని ఆయా రాష్ట్రాల పర్యాటక శాఖల వెబ్‌సైట్‌లను చూస్తే తెలుస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో కూడా ఆయా రాష్ట్రాల రాజధానుల నుంచి ప్యాకేజీలు అమలు చేస్తున్నారు. అమరావతి నుంచే అటువంటివి కనిపించడం లేదు.

వాహనాలే లేవు

ప్యాకేజీలను అమలు చేయాలంటే తగిన వాహనాలుండాలి. వాస్తవానికి అమరావతిలో పర్యాటక శాఖకు 18 సీట్ల బస్సు మాత్రమే ఉంది. ఆ బస్సును కొన్నాళ్ల పాటు నడిపి ప్రస్తుతం మూలన పడేశారు. కొత్త వాహనాలను కొనుగోలు చేస్తున్నామని, ఇతర జిల్లాల నుంచి వాహనాలను రప్పిస్తున్నామని చెబుతున్నారు తప్పితే ఆచరణలో విఫలమవుతున్నారు. బోర్డు సమావేశాల్లో తీర్మానం జరిగిందని, త్వరలోనే వాహనాలు వచ్చేస్తున్నాయనే ప్రకటనలు నీటిపై రాతలుగా మారాయి. ఫలితంగా ప్యాకేజీలను ప్రవేశపెట్టే ధైర్యం చేయలేని పరిస్థితి స్థానిక అధికారుల్లో నెలకొంది.



భవానీపురం హరిత బరంపార్కు వద్ద మినీ బస్సు

పుష్కరాల సమయంలోనే...

గోదావరి పుష్కరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి బస్సులను రప్పించి విజయవాడ నుంచి బస్సుల్లో పర్యాటకులను పుష్కర స్నానం చేసేందుకు తీసుకెళ్లి.. తీసుకొచ్చేలా ప్యాకేజీ రూపొందించారు. ఆ ప్యాకేజీలకు అప్పట్లో మంచి స్పందన లభించింది. ఆ తర్వాత తిరుపతి, శ్రీశైలం ఆలయాలను తిలకించేలా ఒక ప్యాకేజీ రూపొందించారు. ఆ ప్యాకేజీ ఎప్పుడు ప్రారంభించారో..? ఎప్పుడు నిలిపివేశారో? కూడా తెలియలేదు. హాయ్‌ల్యాండ్‌ను తిలకించేందుకు మరొక ప్యాకేజీ ప్రవేశపెట్టారు. సాయంత్రం వేళ దానిని అందుబాటులోకి తేవడంతో ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం రాజధాని ప్రాంతాన్ని తిలకించేలా ఒక ప్యాకేజీ ఉంది. దానికీ సందర్శకుల ఆదరణ కొరవడింది.

భవానీపురం, న్యూస్‌టుడే

రాజధాని అమరావతిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తుంటే.. పర్యాటకాభివృద్ధి సంస్థ అధికారులు మాత్రం ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. పర్యాటకులను ఆకర్షించేలా ప్యాకేజీలను రూపొందించాలని చెబుతున్నా పట్టించుకోవడం లేదు. రాజధాని ప్రాంతానికి కొన్ని ప్రత్యేకతలుంటాయి. రాజధాని నుంచి రాష్ట్రం నలుమూలల్లోని పర్యాటక ప్రదేశాలు తిలకించేలా, వీలైతే పక్క రాష్ట్రాలకు సైతం వెళ్లేలా ప్యాకేజీలు రూపొందిస్తారు. ఇతర రాష్ట్రాల్లో ఇదే విధానం అమలవుతోంది. కానీ... ఇక్కడ మాత్రం ఒక్క పర్యాటక ప్యాకేజీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదు. గత ప్యాకేజీలకు సైతం మంగళం పలికారు. కనీసం నగర వాసులకు కూడా పర్యాటక ప్రాంతాల సమాచారం, ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ) కార్యక్రమాలు తెలియని పరిస్థితి నెలకొంది. సంస్థ వెబ్‌సైట్‌లోనూ సమాచారం ఉండకపోవడం గమనార్హం.

ముందున్న తెలంగాణ





పర్యాటక ప్యాకేజీలను రూపకల్పన, అమలులో తెలంగాణా రాష్ట్రం ముందుంది. హైదరాబాద్ నుంచి అమలవుతున్న ప్యాకేజీల్లో అనేకం మన రాష్ట్రంలోని పర్యాటక, సందర్శనీయ ప్రదేశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించినవే. కానీ... మన అధికారులు మాత్రం అమరావతి నుంచి మన రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలను కలుపుతూ ప్యాకేజీలను రూపొందించడం లేదు. హైదరాబాద్ సిటీ టూర్, రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన, టెంపుల్, రూరల్ టూరిజం, నాగార్జున సాగర్ సందర్శన, కాకతీయ హెరిటేజ్ టూర్, జన్నారం వైల్డ్ లైఫ్ టూర్ ప్యాకేజీలు.. వాటి టికెట్టు ధరలను తెలంగాణ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అంతర రాష్ట్ర టూర్ ప్యాకేజీలను సైతం నిర్వహిస్తున్నారు. షిర్డీ చుట్టు పక్కల ఉన్న ఆలయాలు, సందర్శనీయ, చారిత్రక ప్రాంతాలను తిలకించేలా కూడా ఒక ప్యాకేజీ రూపొందించారు. రాయలసీమలోని శ్రీశైలం, అహోబిలం, మహానంది, యాగంటిలను తిలకించేలా ప్యాకేజీ, పాపికొండలు, అరకు, కోనసీమ, ఊటీ-మైసూరు, బెంగళూరు ప్యాకేజీ, గోవా టూర్‌లను ప్రవేశపెట్టారు. విజయవాడ సమీపంలో ఉన్న సూర్యలంక బీచ్‌ను తిలకించేలా, దక్షిణ భారతదేశంలోని సందర్శనీయ ప్రాంతాలను తిలకించేలా మరొక ప్యాకేజీ ఉంది. ప్యాకేజీ వివరాలు, ఫోన్ నంబర్లు, టోల్‌ఫ్రీ నంబర్లను కూడా వెబ్‌సైట్‌లో ఉంచుతున్నారు. ఆ విషయంలో మనం వెనకబడి ఉన్నాం.

ప్రయత్నాలు చేస్తున్నాం

త్వరలోనే తిరుపతికి ప్యాకేజీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. అందుకు అవసరమైన బస్సులను కొనుగోలు చేసేందుకు కూడా ఉన్నతాధికారుల నిర్ణయం తీసుకున్నాం. ఎక్కువ బస్సులు ఉంటే ప్యాకేజీలను విజయవంతంగా నడిపే అవకాశం ఉంటుంది. త్వరలోనే విజయవాడకు కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉంది. వాటి ద్వారా ప్యాకేజీలను అమలు చేయనున్నాం.

- గంగరాజు, డీవీఎం, పర్యాటకాభివృద్ధి సంస్థ

చెరకులో కలుపు నివారణ

మెట్ట ప్రాంతాల్లో వర్షాధారంగా రైతులు చెరకు సాగు చేస్తున్నారు. సాధారణంగా జూన్, జులై నెలల్లో వర్షాధారంగా సాగు చేస్తుంటారు. సరైన వర్షలు లేకపోవడంతో ఆగస్టు నెలలో కూడా నాటుతున్నారు. వర్షాధారంగా నాటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి వివరించారు.



కలుపు మందు చల్లుతున్న రైతు

చెరకులో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నాట్లు వేస్తున్న రైతులు 87ఎ298, 93ఎ145, 97ఎ85, 20001ఎ63, 83ఎ30, కోటి8201, 2000ఎ56 ,2000ఎ225 రకాలు నాటుకోవాలి. ఎకరాకు 20వేల మూడు కళ్ల ముచ్చెలు నాటాలి. ముదురు గెడల నుంచి విత్తనాన్ని సేకరించాలి. ముచ్చెలను పదిశాతం సున్నపు నీటిలో గంట సేపు నానబెట్టి నాటుకుంటే మొలకశాతం పెరుగుతుంది. నాటిన మూడు రోజులలోపు ఎకరాకు రెండు కిలోలు అట్రజిన్ లేదా మెట్రిబ్యుజిన్ 600 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. 1.25 టన్నుల చెరకు చెత్తను వరుసల మధ్య పల్చగా కప్పాలి. దీనివల్ల తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. కలుపు ఉధృతి తగ్గుతుంది. పీక పురుగును చాలా వరకు నివారించవచ్చు. ఇప్పటికే నాట్లు వేసిన తోటల్లో కలుపు సమస్య మొదలైంది. నివారణకు మెట్రిబ్యుజిన్ 400 గ్రా., 2,4-డి సోడియం సాల్టు 800 గ్రాములు, 200 లీటర్ల నీటిలో కలిపి చెరకు నాటిన 45 రోజులలోపు వరుసల మధ్య పిచికారి చెయ్యాలి.

కలుపు మందులతో- జాగ్రత్తలు: కలుపు మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. లేకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. కలుపు మందులు పిచికారి చేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. ఎరువులతో కలిపి వాడకూడదు. సిఫారసు లేనిదే 2, 3 మందులు కలిపి పిచికారి చెయ్యకూడదు.

- న్యూస్‌టుడే, అనకాపల్లి

తమలపాకు సాగుకు మేలైన రకాలు

తమలపాకు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. తమలపాకులను తీగ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేస్తారు. వీటిలో తెల్లాకు(కపూరి రకం), బంగ్లా, కారపు ఆకు, దేశవాళీ, మితాపాన్ రకాలున్నాయి.

తెల్లాకు రకం: ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు అధికంగా వస్తాయి. పలుచగా, లేతాకు పచ్చ రంగులో ఆకులు అండాకారంలో ఉంటాయి. సువాసన కలిగి నోట్లో వేసుకోగానే కరిగిపోయినట్లు అనిపిస్తాయి. బూజు తెగుళ్లను తట్టుకుంటాయి. ఎండు, కుళ్లు తెగుళ్లను, నీటి ఎద్దడిని తట్టుకోలేవు. చల్లని వాతావరణంలో ఈ తోటలు పెరగవు.

కారపాకు: ఇందులో చిట్టికమ్మురి, గుడ్డుకమ్మురి, వేంపల్లి కారపాకు తదితర రాకాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో వీటిని పండిస్తున్నారు. వీటి ఆకులు మందంగా ముదురాకుపచ్చ రంగులో హృదయాకారంలో ఉంటాయి. ఈ రకాలకు కవటలు తక్కువగా వస్తాయి. వీటి తీగలు కూడా కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల రసంలో ఎక్కువగా యూజినాల్ ఉంటుంది. అందువల్ల ఆకులు కారంగా, ఘాటుగా, లవంగాల రుచిని కలిగి ఉంటాయి. ఇది తెల్లాకు రకం కంటే తక్కువ దిగుబడినిస్తాయి. ఈ తోటలను ఐదు నుంచి 10 సంవత్సరాల వరకు ఉంచుతారు. కొన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటాయి.

బంగ్లా రకం: ఈ రకాన్ని ఎక్కువగా పశ్చిమబంగ, ఒడిశా, మధ్యప్రదేశ్‌ల్లో కృత్రిమంగా నిర్మించిన పందిళ్లపై పెంచుతున్నారు. వీటి ఆకులు కూడా లేతాకుపచ్చ రంగులో పెద్దవిగా, మందగా హృదయాకారంలో ఉంటాయి. వీటి ఆకుల్లోని రసంలో యూజినల్ తక్కువగా ఉంటుంది. కారం తక్కువగా ఉంటుంది. నీటి ఎద్దడిని తట్టుకుంటాయి. ఈ తోటలను ఎక్కువ సంవత్సరాలు పెంచవచ్చు. ఇవి కొన్ని తెగుళ్లను తట్టుకుంటాయి.

దేశవాళి రకం: ఈ రకాన్ని బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు పెద్దవిగా అండాకారంలో ఉండి ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటి తీగలు కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల్లోని రసంలో కొద్దిగా అనిటోల్ ఉంటుంది. అందువల్ల రుచిగా ఉంటుంది. దిగుబడి మధ్యస్తంగా ఉంటుంది.

మితాపాన్: పశ్చిమబంగలోని మిద్నపూర్ జిల్లాలో మాత్రమే ఈ రకాన్ని పండిస్తున్నారు. అన్ని రకాల కంటే ఈ ఆకులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఆకుల్లోని రసంలో అనిటోల్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తియ్యగా, రుచిగా ఉంటాయి. ఆకులు, పెద్దవిగా, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో ఉండి అక్కడక్కడా పసుపు పచ్చని మచ్చలు కలిగి హృదయాకారంలో ఉంటాయి. తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తుంటాయి. కనుక జాగ్రత్తగా పెంచాలి.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరి జిల్లా)



పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి యనమల



పోలీసుల కవాతు

దేశం మనదే..
తేజం మనదే..



ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మచిలీపట్నం సాంస్కృతికం,న్యూస్‌టుడే: దేశభక్తి ప్రబోధిత సాంస్కృతిక అంశాలు స్వాతంత్ర్య దిన వేడుకలకు వన్నె తెచ్చాయి. రెడ్డిరాజుల పాలన నుంచి నేటి అమరావతి భవిష్యత్తులో దాని రూపురేఖలతో కూడిన సజీవ చిత్రాలను కళ్లముందుకు తేవడంలో విద్యార్థులు కృతకృత్యులయ్యారు. జిల్లా పోలీస్‌పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్యదిన వేడుకల్లో జిల్లా నలుమూలలనుంచి పలు విద్యాసంస్థల విద్యార్థులు ఉత్సాహ భరితంగా ఆయా గీతాలకు అనుగుణంగా చేసిన ప్రదర్శనలు మన్ననలు పొందాయి. ఉయ్యూరు శ్రీనివాస విద్యాసంస్థల విద్యార్థులు ఆంధ్రుల చరిత్ర, రాష్ట్రంలోని కళాసంపద, జలవనరులు, ఆనాటి అల్లూరి సీతారామరాజు నుంచి నేటి కరణం మల్లీశ్వరి తదితరుల ఘనతను వివరిస్తూ సాగిన గీతానికి అనుగుణంగా విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు.. వచ్చింది ఆగస్టు 15 అంటూ బల్లిపర్రు గురుకుల పాఠశాల బాలికలు జానపద నృత్యాన్ని ప్రదర్శించారు. మచిలీపట్నం జవహర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శాంతినికేతన్ గీతానికి అనుగుణంగా పదనర్తన చేశారు. గుడివాడ ఏకేటీపీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు క్విట్ ఇండియా చిత్రపటాలతో చేసిన ప్రదర్శన చైతన్యాన్ని నింపింది. వందేమాతరం..వందేమాతరం..జాతీమనదే..తేజం మనదే జాతీయ పతాకంతో పిరమిడ్ నిర్మించి మచిలీపట్నం రాజుపేట లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు ఆకట్టుకున్నారు. ప్రభుత్వ రాంజీ హైస్కూల్ విద్యార్థులు దేశభక్తి పూరిత మూకాభినయాన్ని ప్రదర్శించారు. ఎ.కొండూరు, రెడ్డిగూడెంలకు చెందిన కేజీబీవి విద్యాసంస్థ విద్యార్థులు కూచిపూడి నృత్యంతో ముఖ్యమంత్రి భవిష్యత్తు దార్శనికతను ప్రదర్శించారు.



ప్రభుత్వ పథకాలకు ప్రతీకలు..

మచిలీపట్నం సాంస్కృతికం: ప్రభుత్వ పథకాలకు ప్రతీకలుగా నిలిచిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. సుందరంగా తీర్చిదిద్దిన వాహనాలపై ఆయా శాఖలు సాధించిన ప్రగతి.. అందిస్తున్న పథకాలను వివరిస్తూ సాగిన ప్రదర్శన ఆహుతులను ఆలోచింపచేసింది. రాత నేర్చుకో తలరాత మార్చుకో నినాదంతో అక్షర కృష్ణ శకటం ముందుకు కదిలింది. సూక్ష్మపోషకాలు, రెయిన్ గన్స్, స్ప్రింక్లర్ల వాడకాలు, ఈపోస్ ద్వారా ఎరువుల అమ్మకాలు, జిల్లాలో పంటసాగు వివరాలను అందిస్తూ వ్యవసాయశాఖ రూపొందించిన ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది. షెడ్యూల్ కులాలసేవా సహకార సంస్థ, మైనర్ ఇరిగేషన్ పథకాలు తదితరాలకు సంస్థ అందిస్తున్న ఆర్థిక చేయూతను వివరించడంతోపాటు వివిధ రంగాల్లో ఆధునిక పరికాల వినియోగాన్ని తెలియజేశారు. మొట్టమొదటిసారిగా విజయవాడ నగరపాలక సంస్థ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొంది. కృష్ణాడెల్టాలో గోదావరి పరవళ్లు శీర్షికతో సాగిన జలవనరులశాఖ ప్రదర్శన ఆగస్టు 14వరకు 30 టీఎంసీల నీరు డెల్టాకు అందించిన విషయాన్ని తెలియజేసింది. గ్రామీణ నీటిసరఫరా శాఖ శకటంపై మరుగుదొడ్ల వినియోగ ఆవశ్యకత, పశుసంవర్ధకశాఖ అందిస్తున్న ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, కూచిపూడి నాట్యాంశాన్ని ప్రదర్శిస్తూ ముందుకుసాగిన సర్వశిక్ష అభియాన్ శకటంపై ఆనందలహరి అభ్యసన, తదితర పథకాల వివరాలు చోటుచేసుకున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ, ఉపాధి హామీ పథకం , సాంఘిక సంక్షేమం, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గిరిజనసంక్షేమశాఖ , తదితర శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. వ్యాఖ్యాతగా భావతరంగిణి సంపాదకుడు భవిష్య వ్యవహరించారు.



మొదటి బహుమతి అందుకున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటం



ద్వితీయస్థానంలో వ్యవసాయ, వైద్యఆరోగ్యశాఖలు ...



తృతీయ స్థానంలో ఎస్సీ కార్పొరేషన్...



ఉయ్యూరుకు చెందిన శ్రీనివాసస్కూల్ విద్యార్థుల నృత్యం



అలరించిన కేజీబీవీ విద్యార్థుల నృత్య ప్రదర్శన



భరతమాతగా మచిలీపట్నం రాజుపేట నారాయణస్కూల్ విద్యార్థిని

హాయ్! బుజ్జీ!!

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

- అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

ఒకే ప్రశ్న





'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?



నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?
రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?
వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్త్రన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం

ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org

Cell: 80085 51844

గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న

వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?

- కె. లావణ్య, కూచిపూడి

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేక పోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.


మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	




బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W అంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?



మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహా విష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వ్యావర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee తెలుగు: **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మి, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

HBO: **ఉదయం:** 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

గ్రామీణ గృహ నిర్మాణ పనులు వేగవంతం

18న గ్రామ సమాఖ్యలతో సమావేశం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామీణ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఈవిషయంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి లక్ష్యాలను సాధించాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సూచించారు. నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి మంగళవారం అధికారులతో నిర్వహించిన దూరవాణి సదస్సులో కలెక్టరు మాట్లాడుతూ మహిళా సమాఖ్య సంఘాల సభ్యులలో గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.లక్ష అదనంగా బ్యాంకు రుణం మంజూరు చేసే విధంగా డీఆర్డీఏ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ క్రమంలో ఈనెల 18వ తేదీ శుక్రవారం గ్రామ సమాఖ్య సంఘాలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలాల ప్రత్యేకాధికారులు ప్రతి గురువారం గ్రామాలు సందర్శించే తరుణంలో గృహ నిర్మాణాలపై సమీక్షించాలన్నారు. ఉపాధి హామీ కూలీలు తాము చేస్తున్న పనులకు సరాసరిన రూ.150లు పొందే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 12 వేల పంటకుంటలకు గాను, 7,200 పంట కుంటలు తవ్వడం జరిగిందన్నారు. మిగతా వాటిని తవ్వించి లక్ష్య సాధించాలన్నారు.

మహనీయుల ఆశయాలు నెరవేర్చాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : దేశంలోని ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో చిక్కుకుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ హనుమాన్‌పేట సీపీఐ రాష్ట్ర కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70ఏళ్లు గడిచినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. మహనీయుల ఆశయాలు నెరవేరాయా? అనే విషయమై మేధావులు, లౌకికవాదులు, రాజకీయ పార్టీలు సమీక్షించుకోవాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత భాజపా, సంఘ్ పరివార్ శక్తులు, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ప్రభుత్వాన్ని నడుపుతున్నాయన్నారు. పసిపిల్లల ప్రాణాల కంటే ఆవులకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వడం దారుణమన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా జరగాల్సిన ఎన్నికలను ధనికులు, కార్పొరేట్ వర్గాలు శాసించే స్థాయికి చేరుకోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, అక్కినేని వనజ, పెన్మొత్స దుర్గాభవానీ, వై.చెంచయ్య, కె.వి.వి.ప్రసాద్, సి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సీపీఐ నగర కార్యాలయంలో కూడా నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ నేతృత్వంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.



కేక్ కట్ చేస్తున్న సీపీఐ నగర కార్యదర్శి శంకర్ తదితరులు



జెండా ఆవిష్కరిస్తున్న రామకృష్ణ, శంకర్ తదితరులు

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు

ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	10:55	బుధవారం మినహా
విశాఖపట్నం	15:35	బుధవారం మాత్రమే
తిరుపతి	7:55	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	15:50	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

దుర్గగుడి విశేషాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు చేస్తారు. ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీసమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్లకు శాంతి కళ్యాణం నిర్వహిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 108 బంగారు పుష్పాలతో రుత్వికులు స్వర్ణపుష్పపూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,500 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

ఉప్పొంగిన దేశభక్తి

ప్రతిభ చూపిప అధికారులకు పురస్కారాలు ఆకట్టుకున్న స్టాల్స్

జిల్లాలో స్వాతంత్ర్యదిన వేడుకలు వైభవంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెలు రెపరెపలాడాయి. ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉప్పొంగింది. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా ప్రగతిపై వివిధ శాఖలు సాధించిన లక్ష్యాలు, అభివృద్ధి అంశాలు తదితరాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, నీటి యాజమాన్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్య, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖలు ఇందులో పాల్గొన్నాయి.ఉత్తమ పనితీరును కనబరచిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు మంత్రి యనమల రామకృష్ణుడు పురస్కారాలు అందజేశారు.



జిల్లాకోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి లక్ష్మణరావు






తిరువూరులో జాతీయ జెండాకు విద్యార్థుల అభివాదం

గంపలగూడెం మండలం కొణిజెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు మూడు రంగులతో వేసిన చిత్రం



మచిలీపట్నం కోనేరు సెంటరులో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల



ఆర్థికమంత్రి యనమల నుంచి పురస్కారాలు తీసుకుంటున్న జిల్లా అధికారులు..డీఆర్వో వేణుగోపాలరెడ్డి,జడ్పీసీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, డీపీవో ఆనందబాబు, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు, సర్వే ఏడీ విజయకుమార్, బీసీవెల్ఫేర్ డీడీ యుగంధర్,ఎక్సైజ్ డీసీ సత్యప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు, ఎస్ఎస్ఏ పీవో ప్రసాద్‌బాబు, వ్యవసాయశాఖ జేడీ నర్సింహారావు, డీఎంహెచ్ఓ శాస్త్రి, డ్వామా పీడీ రాజగోపాల్, డీఎఫ్ఓ బెనర్జీ,కేడీసీసీబీ డీజీఎం రంగబాబు, పౌరసరఫరాలశాఖ ఏఎస్ఓ ఎన్‌వీరాముడు,డివిజనల్ పీఆర్‌వో ఎస్ వీ మోహనరావు.



కలెక్టరేట్ ఉద్యోగులు ఆనంద్, కల్పన, లక్ష్మీప్రసీద,కలెక్టర్ గన్‌మెన్ బాలకృష్ణ, విజిలెన్స్ తహసీల్దారు ఇందిరాదేవి,ఎస్సీ కార్పొరేషన్ ఈఓ లావణ్య, పీఆర్ఏఈ అనూరాధ, డీపీవో కార్యాలయ జేఏ సౌజన్య, సీడీపీవో కే.గ్లోరీ, జూనియర్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి కె.రమేష్, జడ్పీ సూపరింటెండెంట్ దారపు శ్రీనివాస్, ఎంపీడీవో జి.సూర్యనారాయణ, సీఐలు మూర్తి, వాసవి, సత్యకిశోర్, ఎస్సై హబీబ్‌బాషా,డీఈఓ కార్యాలయం ఉద్యోగులు వెంకటేశ్వరరావు, అశోక్, స్కౌట్అండ్ గైడ్స్ కార్యదర్శి కైలాసపతి,రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి.